

అద్దంకి సోదరులకు అడ్డాగా మారిన మల్లన్న దేవాలయం


# జర్నలిస్ట్ వార్త

TELTEL/2023/87607

అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 328 శుక్రవారం3 జనవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## మరింత గడువు కావాలి

ఈ కార్ రేసు విచారణలో ఇడిని కోరిన ఐఎఎస్ అర్వింద్‌కుమార్, హెచ్ఎండిఎ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డి నేటి విచారణకు రెడ్డి గైర్హాజరు



2లో.

## తెలుగు పండుగకు వేళాయే

- నేటి నుంచి మూడు రోజుల పాటు ప్రపంచ తెలుగు మహాసభలు
- నిర్వహించనున్న ప్రపంచ తెలుగు సమాఖ్య

2లో.

## స్థానిక సంస్థలపై.. మంత్రి పొన్నం ఫోకస్



2లో.



# 14నుంచే రైతుభరోసా..!

- రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే యోచన
- అసలుసిసలు సాగుదారులకే సాయం
- కేబినేట్ సబ్ కమిటీలో మరోమారు చర్చ

హైదరాబాద్,జనవరి2 (జర్నలిస్ట్ వార్త):

రైతు భరోసాపై చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ ఇక సాగురైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. మిగతాది 2లో...



# క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం

- నలుగురికి మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలు
- డి.గుకేశ్, హర్మన్‌ప్రీత్ సింగ్, ప్రవీణ్ కుమార్, మను బాకర్‌ల ఎంపిక
- అర్జున అవార్డుకు 32మంది, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురి ఎంపిక
- అర్జున అవార్డుల్లో తెలుగమ్మాయిలు దీప్తి, యర్రాజీలకు చోటు




2లో.

## అసదుద్దీన్ పిటిషన్ విచారణకు సుప్రీం ఓకే



న్యూఢిల్లీజనవరి2 (జర్నలిస్ట్ వార్త):

1991 నాటి ప్రార్ధనా స్థలాల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు ఇవాళ అంగీకారం తెలిపింది. 1947, ఆగస్టు 15వ తేదీ నాడు మతపరమైన స్థలాల అంశంలో ఎటువంటి చట్టం అమలులో ఉందో, అదే తరహా విధానాన్ని మెయిన్‌టేన్ చేయాలని ఆ పిటీషన్‌లో కోరారు. చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసులో విచారణ చేపట్టింది. ప్రార్ధనా స్థలాలకు చెందిన కేసులతో లింకున్న వాటికి అసద్ పిటీషన్‌ను జోడించాలని సుప్రీం ఆదేశించింది. ఫిబ్రవరి 17వ తేదీ ఆ పిటీషన్‌పై విచారణ జరిగే అవకాశాలు ఉన్నాయి. ఎంపీ అసదుద్దీన్ తరపున అడ్వకేట్ నిజాం పాషా

# కాంగ్రెస్ కుట్రలను నిలదీద్దాం

- రాష్ట్రంలో కొనసాగుతున్న నిరంకుశపాలనపై పోరాటం కొనసాగిద్దాం
- -గత సంవత్సరమంతా ప్రజల పక్షాననిలిచాము
- పార్టీ శ్రేణుల పోరాటంవల్లనే పాలకపక్షం అవినీతిని,అరాచకాన్ని అడ్డుకోగలిగాము
- కొత్త సంవత్సరం సందర్భంగా పార్టీశ్రేణులకు కెటిఆర్ ప్రత్యేక సందేశం



హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ తుగ్లక్ విధానాల పైన, నిరంకుశ పాలన పైన, హామీలను ఎగవేసిన మోసపూరిత ప్రభుత్వ తీరుపైన మన పోరాటం కొనసాగిద్దామని భారత రాష్ట్ర సమితి శ్రేణులకు పార్టీ వర్కిం గ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. పోయిన ఏడాది పాటు కాంగ్రెస్ పార్టీ పరిపాలన వైఫల్యాలను ఎండగట్టిన పార్టీ శ్రేణులకు కొత్త సంవత్సరం సందర్భంగా కెటిఆర్ ప్రత్యేక సందేశం ఇచ్చారు. ప్రాణ సమానులైన%౦%

మ న బిఆర్ఎస్ తోబుట్టువుల్లారా.. అంటూ ప్రా రంభించిన కెటిఆర్, గత ఏడాది పాట చేసిన పోరాటాల ను నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తూనే రానున్న రో జుల్లోనూ కాంగ్రెస్ మోసపూరిత ప్రభుత్వాన్ని గద్దెదించేదాకా పో రాటం సాగిద్దామని పిలుపునిచ్చారు. గత ఏడాది కాలం గా ఈ కాంగ్రెస్ నిరంకుశ పాలనపై గులాబీ సైనికులందరూ కనబరిచిన పోరాట స్పూర్తికి పేరుపేరునా ప్రతి ఒక్కరికి శిరస్సువంచి సలాం చేస్తున్నా అని పేర్కొన్నారు. గెలుపు ఓటములతో నిమిత్తం లేకుండా..

## సిఎంఆర్ కళాశాల వద్ద కొనసాగిన ఆందోళనలు



హైదరాబాద్, జనవరి2 (జర్నలిస్ట్ వార్త):

గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయలోని సిఎంఆర్ కళాశాల వసతి గృహం బాత్రూంలో విద్యార్థినులు ఉన్న సమయంలో రహస్యంగా వీడియోలు తీశారన్న ఘటనపై జరుగుతున్న ఆందోళన గురువారం కూడా కొనసాగింది. ఉదయం నుండి సీఎంఆర్ కళాశాల ఆవరణలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాలతో పాటు భారతీయ జనతా పార్టీ నాయకులు వసతి గృహం ముందు ఆందోళన కార్యక్రమాల నిర్వహించారు. విద్యార్థి సంఘాల మహిళా నాయకులు వసతి గృహం గేటు దూకి లోపలికి వెళ్లి గేటు తాళం పగలగొట్టారు. సీఎంఆర్ వసతి గృహ వార్డెన్ ప్రీతి విద్యార్థినులను బ్లాక్ మెయిల్ చేసే విధంగా మాట్లాడిందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు.

## రైతు భరోసాపై షరతులా..?

### సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్



హైదరాబాద్, జనవరి2 (జర్నలిస్ట్ వార్త):

రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషతరుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు.

# క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం

న్యూఢిల్లీ,/ హైదరాబాద్, జనవరి2 (జర్నలిస్ట్ వార్త): క్రీడా రంగంలో విశేష ప్రతిభకనబరిచిన క్రీడాకారులను అవార్డులతో కేంద్రం గౌరవించింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలకు నలుగురిని ఎంపిక చేసిన కేంద్రం.. అర్జున అవార్డుకు 32మందిని, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురిని ఎంపిక చేసింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి గాను నలుగురు క్రీడాకారులను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది. చెస్ విభాగంలో డి.గుకేశ్, హాకీ విభాగంలో హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్, షూటింగ్ విభాగంలో మను బాకర్‌ను ఈ అవార్డులు వరించాయి. అలాగే, 32మందిని అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలకు ఎంపిక చేశారు. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. జనవరి 17న ఉదయం 11గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా వీరంతా పురస్కారాలను అందుకుంటారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది.

భారత స్వాతంత్ర్యం వచ్చాక.. ఒకే ఒలింపిక్ గేమ్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్‌గా మను బాకర్ ఘనత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్యాలను సొంతం చేసుకుంది. తొలి జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ప్రకటించిన జాబితాలో పేరు ఉండటంతో క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.







ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన గుకేశ్‌కు ఖేల్ రత్న అవార్డు వరించింది. ఫైనల్‌లో చైనా ప్లేయర్‌పై అద్భుత విజయంతో ఛాంపియన్‌గా నిలిచాడు. ఒలింపిక్స్‌లో వరుసగా భారత్ రెండో పతకం సాధించడంలో హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. పారాలింపిక్స్‌లో ప్రవీణ్ కుమార్ హై జంప్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఇక అర్జున అవార్డులు దక్కిన వారిలో ఇద్దరు తెలుగు అమ్మాయిలు ఉన్నారు. జ్యోతి యర్రాజి (అ÷–లథెటిక్స్),దీప్తి జివ్వాంజి ఉన్నారు.

ఇక మిగిలిన వారిలో అన్ను రాణి (అ÷–లథెటిక్స్), నీతు (బాక్సింగ్), స్వీటీ బురా (బాక్సింగ్), అవంతిక అగర్వాల్ (చెస్), సలీమా (హాకీ), అభిషేక్ (హాకీ), సంజయ్ (హాకీ), జర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ), సుఖ్‌జీత్ సింగ్ (హాకీ)

స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్), సరబ్‌జోత్ సింగ్ (షూటింగ్), అభయ్ సింగ్ (స్క్వాష్), సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్),అమన్ (రెజ్లింగ్),రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్),ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్),అజీత్‌సింగ్ (పారా అథ్లెటిక్స్),సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్),ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్),హెచ్. హోకాటో సీమ(పారా అథ్లెటిక్స్), సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్), నవ్‌దీప్ (పారా అథ్లెటిక్స్), నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్), తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్), నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్)

మనీశా రాం దాస్ (పారా బ్యాడ్మింటన్), కపిల్ పర్మార్ (పారా జుడో),మోనా అగర్వాల్ (పారా షూటింగ్)

రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్), అర్జున అవార్డ్స్ (లైఫ్‌టైమ్), సుచా సింగ్ (అ÷–లథెటిక్స్), మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్) ఉన్నారు. ఇక ద్రోణాచార్య అవార్డులు (కోచ్‌లు) దక్కించుకున్న

వారిలో సుభాష్ రాణా (పారా షూటింగ్), దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్), సందీప్ సంగ్వాన్ (హాకీ), లైఫ్‌టైం కేటగిరీలో.. మురళీధరన్ (బ్యాడ్మింటన్), అర్మాండో ఆగ్నెలో కొలాకో (ఫుట్‌బాల్) ఉన్నారు.

# మరింత గడువు కావాలి

హైదరాబాద్ : ఫార్ములా ఈ రేస్ కేసులో ఈడి విచారణకు హెచ్‌ఎండిఎ రిటైర్డు చీఫ్ ఇంజనీర్ బిఎల్‌ఎన్ రెడ్డి గురువారం గైర్హాజర్ అ య్యారు. తనకు మరికొంత సమయం కావాలని ఈ నెల 8వ తేదీన విచారణకు వస్తానని ఆయన ఈడికి మెయిల్ ద్వారా తెలియజేశారు. అలాగే శు క్రవారం ఈడి విచారణకు హాజరు కావాల్సిన ఐఎఎస్ అధికారి అర్వింద్‌కుమార్ కూడా తాను ఈ నెల 9న హాజరుకానున్నట్టు ఈడి అధికారులకు మెయిల్ పంపించారు. వీరి విజప్తికి ఈడి కూడా సానుకూలంగా స్పందించింది. ఇదే కేసులో ఈడి నుంచి సమన్లు అందుకున్న ఎ1 నిందితుడు, మా జీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్ ఈ నెల 7న విచారణకు హాజరు కావాల్సి ఉండగా ఆయన హాజరు కూడా అనుమానమేనని అంటున్నారు. ఇదే కేసు లో తనపై ఎసిబి నమోదు చేసిన కేసు అక్రమమని కెటిఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేయడంతో తీ ర్పును హైకోర్టు రిజర్వు చేసిన విషయం తెలిసిం దే. ఈ తీర్పు తమకు అనుకూలంగా వస్తుందన్న నమ్మకంతోనే గురు, శుక్రవారాలలో ఈడి విచారణకు బిఎల్‌ఎన్ రెడ్డి , అర్వింద్‌కుమార్ గైరాహజర్ అయి ఉంటారనే ప్రచారం జరుగుతోంది.ఈ కార్ రేసు ఉదంతంలో తనపై ఎసిబి నమోదు చేయడం, దాని ఆధారంగా ఈడి కూడా కేసు న మోదు చేయడాన్ని కెటిఆర్ హైకోర్టులో సవాల్ చే యగా, ఆయన తరఫున హైకోర్టులో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు వినిపించారు. ఈ వ్యవహారంలో అసలు అవినీతే జరగలేదన్నది కెటిఆర్ వాదన. ఈ రేస్ పై 14 నెలలు తర్వాత కేసు పెట్టారని, ఇది పూర్తిగా రాజకీయ క క్షగా ఆయన తరఫు న్యాయవాది హైకోర్టులో వా దించగా, ప్రభుత్వం తరఫున ఎజి సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తు దశలో ఉందని, ఈ సమయంలో అడ్డుకోవడం సరికాదని ఎజి హైకోర్టును కోరిన విషయం తెలిసిందే. ఇరు పక్షాల వాదనల తర్వాత క్వాష్ పిటిషన్ పై హైకోర్టు తీర్పును రిజర్వ్‌లో పెట్టడంతో పాటు తీర్పు వెల్లడించే వరకు కెటిఆర్‌ను అరెస్టు చేయొద్దని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో హైకోర్టు లో తమకు అనుకూలంగా తీర్పు వస్తుందన్న అంచనాతోనే ఈ కేసులో ఎ3 బిఎల్‌ఎన్ రెడ్డి, ఎ2 అర్వింద్‌కుమార్ ఈడి విచారణకు హాజరు కాకుండా గడువు కోరినట్టు అధికార వర్గాల సమాచారం. ఈ–కార్ రేసు పై ఎసిబి పెట్టిన కేసును హైకోర్టు కొట్టివేస్తే, అప్పుడు ఈడి పెట్టిన కేసు కూడా ఉండదని బిఎల్‌ఎన్ రెడ్డి, అర్వింద్‌కుమార్ ధీమాగా ఉన్నట్టు తెలిసింది.

**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌కు ఈడి నోటీసు**

ఈ కార్ –రేస్ నిర్వహణకు ఫార్ములా ఈ ఆపరేషన్స్ అనే సంస్థకు నేరుగా రూ. 45.71 కోట్లను యుకె కరెన్సీని పౌండ్ల రూపంలో బదిలీ చేసిన వ్యవహారం పై ఇడి ఆరా తీస్తోంది. ఈ కారు రేస్ నిర్వహణ లో ఆర్థిక లావాదేవీలలో ఫెమా నిబంధనల ఉల్లంఘన జరిగినట్టు తాజాగా ఈడి తన దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ మేరకు నిధులను బదిలీ చేసిన హైదరాబాద్ హిమాయత్ నగర్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌కు కూడా ఈడి నోటీసులు జారీ చేసినట్టు సమాచారం. ఎవరి ఆదేశాలతో విదేశీ సంస్థకు నిధులు చెల్లించారనే కోణంలో ఈడి ఆరా తీస్తోన్నట్టు సమాచారం.

## రాష్ట్ర స్థాయి కోకో టోర్నమెంట్ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష

**- సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పక్కా గా నిర్వహించాలి**

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**




వరంగల్/జనవరి (జర్నలిస్ట్ వార్త): వరంగల్‌జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గీసుకొండ మండలంలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి సీనియర్స్ కోకో టోర్నమెంట్ నిర్వహణపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సంబంధిత అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పాల్గొని ఏర్పాట్లు పక్కగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర స్థాయి కోకో టోర్నమెంట్ జనవరి 8 ,9 ,10, 11 తేదీలలో జరగబోయే రాష్ట్ర స్థాయి సీనియర్స్ కోకో టోర్నమెంట్ కు దాదాపు 500 మంది క్రీడాకారులు చెల్లెలు, వారికి కావలసిన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చేయుటకు డిఆర్ఓ విజయ లక్ష్మి, డీఈవో జ్ఞానేశ్వర్, గీసుకొండ ఎమ్మార్వో రియాజుద్దిన్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సత్య వాణి, వరంగల్ జిల్లా కో కో అసోసియేషన్ సెక్రటరీ, వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ, గీసుకొండ స్పెషల్ ఆఫీసర్ సురేష్ తదితర అధికారులతో సమీక్షించి, త్రాగునీటి వసతులు ,శానిటేషన్, హాస్టల్ సౌకర్యం కల్పించుట తదితర అంశాల పై సమీక్షించారు. టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోటా రాంబాబు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలపై..మంత్రి పొన్నం ఫోకస్

హైదరాబాద్, జనవరి2 (జర్నలిస్ట్ వార్త): స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోకస్ పెట్టారు. అందులో భాగంగానే గత రెండురోజులుగా హు స్నాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాల్లోని పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తూ దిశానిర్ధేశిస్తున్నారు. గురువారం సైతం హుస్నాబాద్ నియోజకవర్గంలోనిచిగురుమామిడి, సైదాపూర్, తదితర మండలాల్లో కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తూ ముందుకు సాగు తుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సంక్రాంతికిరైతుభరోసా అందిస్తామని తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీలో రైతుభరోసాపై నిర్ణయం తీసుకుంటామనిపేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు ద గ్గర పడుతున్న తరుణంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోకస్ పెట్టారు. గత రెండు రోజులుగా పలు మండలాలలో ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ దిశా నిర్ధేశనం చేస్తున్నారు. గ్రా మాల్లో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకరావాలని సూచిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని



కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ప్రజల వద్దకు వెళ్లి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేసిందని ప్రశ్నించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇ చ్చిన హామీలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. ఇప్పటికే 200 యూనిట్ల ఉచి త విద్యుత్, 500లకే గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం అమలు చేయడంతో 90శాతం ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. త్వరలోనే కొత్త రేషన్‌కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని పేర్కొంటున్నారు. ఏడాది కాలంలోనే హుస్నాబాద్ నియోజకవర్గం గౌరవం పెరిగిందన్నారు. ఇప్పటికే 55వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. సన్న వడ్లకు 500బోనస్ ఇచ్చామని గుర్తు చేశారు.

అదే విధంగా రైతులకు ప్రభుత్వం 2లక్షల రుణమాఫీ చేసిందని, గురుకుల పాఠశాలలకు డైట్ చార్జీలు పెంచామని గుర్తు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే వారు గ్రామాల్లో కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం, సాగునీరు అందించడమే ప్రధాన లక్షమన్నారు. సంక్రాంతికి రైతుభరోసా అందిస్తామని తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీలో రైతుభరోసాపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఇప్పటికే 30వేల కోట్ల వ్యవసాయం రైతు సంక్షేమం కోసం కేటాయించామన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని కార్యకర్తలకు, ముఖ్య నేతలకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిల్లా పని చేయాలని సూచించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లి సూచిస్తూ పార్టీ శ్రేణులతో సమావేశాలను నిర్వహిస్తున్నారన్నారు.

# 14నుంచే రైతుభరోసా

(మొదటి పేజి తరువాయి)

జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది. రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి మంత్రివర్గ సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని నిర్ణయించారు. జనవరి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. అయితే, ఈ తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. ఇక జనవరి 14వ తేదీన సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# తెలుగు పండుగకు వేళాయే

హైదరాబాద్ : ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలకు హైదరాబాద్ ముస్తాబైంది. జనవరి 3 నుంచి 5వ తేదీ వరకు హెచ్‌ఐసిసి నోవాటెల్‌లో ఈ మహాసభలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారిని సంఘటిత పరచి, తెలుగు భాష, సాహి త్యం, సంస్కృతి, కళలు, సాంప్రదాయ విలువలను, తెలుగు జాతి వారసత్వ సంపదను పరిపోషిస్తూ నేటితరం, భావితరాల కు అందించే లక్ష్యంతో ఈ సభలను నిర్వహిస్తున్నారు. ప్ర పంచ తెలుగు సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరాదత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహాసభలకు ఏర్పాట్లను పూర్తి చేశారు. వివిధ రంగాల కు చెందిన ఎంతోమంది తెలుగు ప్రముఖులు ఈ మహాసభలకు హాజరవుతున్నారు. రాజకీయ నాయ కులు, సినీకళాకారులు, సాహితీ వేత్తలు, వ్యాపార ప్రముఖులు, ఇతర రంగాల కు చెందినవారు కూడా ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. జనవరి 3వ తేదీన జరిగే ప్రారంభ కార్యక్రమానికి ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. జనవరి 5వ తేదీన జరిగే ముగింపు వేడుకలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారని ప్రపంచ తె లుగు సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరాదత్ తె లిపారు. ప్రముఖ తెలుగు పారిశ్రామి కవేత్తల ను, ఇతర రంగాలకు చెందిన కొందరు తెలు గు ప్రముఖులను కూడా ఆహ్వానించి సత్కరించనున్నారు.

ఈ ద్వైవార్షిక అంతర్జాతీయ మ హాసభల్లో ప్రపంచ తెలుగు సమాఖ్య అనుబం ధ సంస్థల ప్రతినిధుల సమావేశం, వాణిజ్య, పారిశ్రామిక వేత్తల సదస్సులు కూడా ఏర్పా టు చేశారు. సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగాజానపద కళారూపాల ప్రదర్శన, కూచిపూడి నృత్య రూపకాలు, సాహితీ రూపకములు, భాషా, సంస్కృతులపై ప్రముఖుల ప్రసంగాలు, సినీ కళాకారుల ప్రదర్శనలు, సినీసంగీత విభావరి, తెలుగువారి చేనేత వస్త్ర అందాల ప్రదర్శన లతో పాటు మరికొన్ని ఆసక్తికర కార్యక్రమాలు ఉంటా యని నిర్వాహకులు వెల్లడించారు. యునికార్న్ కంపెనీలు స్టార్టప్ కంపెనీలు కూడా ఇందులో పాల్గొంటున్నాయి. విదేశాల్లో ఉన్న తెలుగు సంఘాల నాయకులు కూడా ఈ మహాసభల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వస్తున్నారు. ప్రపంచ తెలుగు సమాఖ్య వైస్ ప్రెసిడెంట్ కవిత దత్ మాట్లాడుతూ ఈ మూడు రోజులపాటు వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేశామని చెప్పారు. 10 మందికి బిజినెస్ యాచీవర్ అవార్డులు ఇస్తున్నామని, అదే విధంగా తమ తమ కంపెనీల ద్వారా సేవ %–% దాతృత్వ కార్యక్రమాలు చేస్తున్న వారికి సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబులిటీ) అవార్డ్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో 3 రోజులపాటు జరిగే కార్య క్రమాల వివరాలను కూడా ఆమె తెలియజేశారుతెలియజేశారు.

# కాంగ్రెస్ కుట్రలను నిలదీద్దాం

## పార్టీశ్రేణులకు కెటిఆర్ ప్రత్యేక సందేశం

(మొదటి పేజి తరువాయి)

క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు కనబరిచిన కదనోత్సాహం.. రాష్ట్ర స్థాయి లో పని చేసే నాయకత్వంలో కూడా మాటలకందని స్థా యిలో కొండంత స్ఫూర్తి నింపిందన్నారు.తెలంగాణ గ్రామ గ్రామాన ఉన్న.. గులాబీ సైనికులు రాష్ట్ర ప్రజలపక్షాన.. విరామం ఎరుగని పోరాటం చేస్తున్నారనీ, అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన ఈ తుగ్లక్ పా లన వల్ల కష్టకాలంలో ఉన్న అన్ని వర్గాల పక్షాన అలుపులేని పోరాటం చేశారని అభినందించారు. ఏడాది కాలం లో పార్టీ శ్రేణులు రైతుల పక్షాన పోరాడారని, నేతన్నల గొంతుకై నిలిచారని పేర్కొన్నారు. మహిళా సమస్యలపై గర్జించారు, బడుగు బలహీనవర్గాల ప్రజల గళమయ్యా రు, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీల పక్షాన సమరభేరి మోగించారు.. నిరుద్యోగుల హక్కుల కోసం కాంగ్రెస్ సర్కారు ను నిలదీశారు.. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీల గారడీని ప్రజాక్షేత్రంలో ఎండగట్టారని పేర్కొన్నారు. మూసీలో మూటలవేట నుంచి లగచర్ల లడాయి వర కూ.. అన్యాయం జరిగిన ప్రతిచోటా బాధితుల పక్షాన మీరు కొట్లాడారనీ, తెలంగాణ ప్రజల గుండెచప్పుడును అడుగుడుగునా మీరు ప్రతిధ్వనింపజేశారని బిఆర్ఎస్ శ్రేణులను ఉద్దేశిస్తూ కెటిఆర్ వ్యాఖ్యానించారు. తెలంగా ణ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు పార్టీ చేసిన పోరాటాలు.. చరిత్రపై చెరగని సంతకాలుగా నిలుస్తాయని పే ర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యల ను, అత్యంత సమర్థంగా తిప్పికొట్టిన సందర్భాలు.. ఈ పోరాటపథంలో నిలిచి ఉండే మైలురాళ్లు మారాయి అని తెలిపారు. తెలంగాణ ప్రజల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దా కా..అసమర్థ, అనాలోచిత కాంగ్రెస్ విధానాలపై..బిఆర్ఎస్ శ్రేణులు మోగించిన జంగ్ సైరన్ ముఖ్యమంత్రికి ముచ్చెమటలు పట్టించిందని అన్నారు. భారత రాష్ట్ర స మితి చేసిన అలుపెరగని పోరాటాల వల్లే..అదానీ ఆశజూపిన రూ.100 కోట్లనుప్రభుత్వం వెనక్కి ఇవ్వాల్సి వచ్చిందని కెటిఆర్ గుర్తు చేశారు.

# సిఎంఆర్ కళాశాల వద్ద కొనసాగిన ఆందోళనలు

(మొదటి పేజి తరువాయి)

ఎవరో వీడియోలు తీశారని వార్డెన్ ప్రీతి దృష్టికి తీసుకెళ్లగా ఆమె విద్యార్థినులను తులనాడుతూ చులకనగా మాట్లాడడం బాధాకరమని అన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు ఝాన్సీ, రాథోడ్ సంతోష్‌లు మాట్లాడుతూ సీఎంఆర్ కళాశాల యాజమాన్యం విద్యార్థుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. సీఎంఆర్ కళాశాల వసతి గృహాల్లో విద్యార్థినులకు రక్షణ కరువైందని ప్రభుత్వం వెంటనే సీఎంఆర్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని వారికి డిమాండ్ చేశారు.సీఎంఆర్ బాలికల వసతి గృహాన్ని పరిశీలించిన మహిళా కమిషన్ రాష్ట్ర కార్యదర్శి పద్మజ రమణసిఎంఅర్ ఐటి బాలికల వసతి గృహమును మహిళా కమిషన్ రాష్ట్ర కార్యదర్శి పద్మజా రమణ పరిశీలించిన అనంతరం వసతి గృహంలో ఉండే విద్యార్థినుల స్టేట్ మెంట్ రికార్డు చేశారు. యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించదంతోనే హాస్టల్ లో భద్రత లేకుండా పోయిందని, హాస్టల్ లో బాత్ రూమ్ కు వెళ్ళిన విద్యార్థినిని గుర్తుతెలియని వ్యక్తి వీడియో తీశారని, కండ్లకోయ్య సిఎంఅర్ ఐటి కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు చేపట్టిన ఆందోళనను రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించిందని పద్మజ తెలిపారు. కళాశాల యాజమాన్యంకు నోటీసులు ఇచ్చామని, విద్యార్థులతో మాట్లాడటం జరిగిందని, మహిళా కమిషన్ చైర్ పర్సన్ కు నివేదిక ఇచ్చి వారి ఆదేశాలతో తదుపరి చర్యలు తీసుకుంటామని కమిషన్ కార్యదర్శి పద్మజ తెలిపారు. ఈ విషయంపై స్పందించడానికి కళాశాల యాజమాన్యం నిరాకరించింది.

# అద్దంకి సోదరులకు అడ్డాగా

# మారిన మల్లన్న దేవాలయం

- ఎండోమెంట్ అధికారులు మల్లన్న దేవాలయం మర్చిపోయారా?
- ఆ ఇరువురిని బదిలీ చేస్తే నష్టమేమిటీ?
- లేదంటే వారికి ఎక్కడినుంచి వెళ్లాలని అనిపించడం లేదా?
- ఇతర దేవాలయాల్లో పని చేసేవారిని మల్లన్న దేవాలయానికి బదిలీ చేస్తే తప్పేమిటి?
- వారి వల్ల ఉన్నతాధికారులకు వచ్చే లాభాలు ఏమిటి?
- ఇంతకాలంగా దేవాలయంలో ఏం జరుగుతుందో ఉన్నతాధికారులకు తెలుసా?
- ఆదాయం వస్తుంది, ఎవ్వరికీ ఏం జరిగినా పర్వాలేదా?
- దోపిడీకి గురవుతున్న భక్తులకు పట్ల బాధ్యత ఎవరిది?
- మల్లన్న దేవాలయంపై ప్రచారమవుతున్న ఆరోపణలు
- దేవాలయ సమీపంలో అడ్డగోలు వసూలు చేస్తే చర్యల తప్పవు

**సంవత్సరాలు గడుస్తున్న వారిని బదిలీ చేయడం లేదు**









**ఐనవోలు/జనవరి 2,(జర్నలిస్ట్ వార్త):** ఐనవోలు శైవక్షేత్రమైన మల్లన్న దేవాలయం సంవత్సరాల కాలంగా అద్దంకి సోదరులకు అడ్డగా మారిపోయిందని ఆలయ ప్రాంగణంలో ప్రచారం జరుగుతుంది. ఎండోమెంట్ అధికారులు సంవత్సరాల తరబడి ఒకే చోట ఒకే కుటుంబానికి చెందిన ఇరువురు సోదరులు ఉద్యోగం చేస్తున్నారు. ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు 7 సంవత్సరాలు, అకౌంటెంట్ అద్దంకి కిరణ్ 20 సంవత్సరాలుగా అక్కడే పని చేస్తున్నానని చెబుతున్నారు. ఒకే చోట ఇన్ని సంవత్సరాలుగా ఆ ఉద్యోగులను మార్చకుండా ఉన్నతాధికారులు ఎందుకు ఆలస్యం చేస్తున్నారన్న విషయమై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి వీరిని బదిలీ చేయడం ఉన్నతాధికారులు మర్చిపోయారా? లేదంటే వరంగల్ జిల్లాలో వారిద్దరి వలె బాధితులు నిర్వర్తించే ఇతర అధికారులే లేకపోయారా? ప్రతి సంవత్సరం అనుకున్నంత ఆదాయం సమకూరుతుంది. బదిలీలు చేయడం ఎందుకులే ఎవరన్నా పని చేయాల్సిందే కదా అనుకుని తేలికపాటిగా తీసుకున్నారు ఏమో.. లేదంటే ఆ ఇరువురు ఉద్యోగులకు ఇక్కడి నుంచి బయటకు వెళ్లాలని యోజన లేని కారణంగా పైరవీలు చేస్తూ ఇక్కడే తిష్ట వేసుకున్నారా ఇలా అనేక కారణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైన ఒకే చోట ఇన్ని సంవత్సరాలుగా పనిచేయడం ఉన్నతాధికారుల ఆశీర్వాద ఫలితమేనని చర్చ జరుగుతుంది. ఒకే కుటుంబానికి చెందిన ఇరువురు సోదరులను ఒకే ఆలయంలో సంవత్సరాల తరబడి ఉన్నతాధికారులకు ఉంచాల్సిన అవసరం ఏమి వచ్చిందని, వారి వల్ల వారికి వచ్చే లాభసాటి ఏముందని పలు అనుమానాలు ప్రచారం అవుతున్నాయి. ఆ ఇరువురు స్థాయిలో మరే ఉద్యోగులు వచ్చిన కానుకలు సమర్పించాల్సింది భక్తులే అన్న సత్యాన్ని ఉన్నతాధికారులు గుర్తించాల్సిన అవసరం ఉంది. సంవత్సరాలుగా మల్లన్న దేవాలయ ఆవరణంలో ఏం జరుగుతుందో ఎండోమెంట్ ఉన్నతాధికారులకు ఏమైనా తెలుసా? అధికారికంగా ఏర్పాటు చేసిన కౌంటర్ల ద్వారా టికెట్స్ సమర్పించినప్పటికీ భక్తులు అధిక ఆర్థికాన్ని చెల్లించాల్సిన పరిస్థితి ఆలయ ప్రాంగణంలో చోటు చేసుకుంటుంది. ఇలాంటి పరిస్థితులపై స్థానికంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు తెలిసినప్పటికీ ఫలితం లేకపోతుంది. ఇట్టి విషయమై జర్నలిస్ట్ వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనాలు తెలిసిందే. తల చిన్నది, తోక పెద్దది అన్న చందంగా మల్లన్న దేవాలయంలో స్వామివారికి లెక్కిస్తే వచ్చే ఆదాయానికి మించిన ఆదాయం అనధికారికంగా వసూల్ చేస్తున్నారు. మల్లన్న స్వామి పై భక్తితో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులను అవకాశం కోసం చూసిన దేవాలయ నిర్వాహకులు ప్రతి జాతర సమయానికి పకడ్బందీగా ప్రణాళిక రూపొందిస్తూ ఉంటారు. భక్తులను నిలువునా దోపిడి చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆలయ ఆవరణంలో ప్రచారం సాగుతోంది. ఇట్టి విషయాలపై ఏ ఒక్క సందర్భంలోనూ సంబంధిత ఉన్నతాధికారులు పర్యవేక్షించిన సందర్భాలు లేకపోయాయని తెలుస్తోంది. ఇది కేవలం వ్యక్తిగత అభివృద్ధి కోసం కొంతమంది దేవాలయ ప్రాంగణంలో బాధ్యత గలవారు ఏర్పాటు చేసుకున్న ప్రయత్నాలుగా ప్రచారం అవుతుంది. చూసి చూడనట్లు ఉన్నతాధికారులు వ్యవహరించడానికి గల కారణాలేమిటి అని పలువురు అనుమానిస్తున్నారు. భక్తితో ఆలయానికి వచ్చే భక్తులను నిలువునా దోపిడీ చేస్తూ, అధికారికంగా ఇచ్చే టోకెన్స్ సరిపోవు అంటూ అడ్డగోలు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నా వారిపై ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఆలయానికి క్రమం తప్పకుండా ఆదాయం వస్తుంది, ఎవరికి ఏం జరిగినా పర్వాలేదు మాకేంటి పని అన్న చందంగా అధికారుల పనితీరు కనిపిస్తుందని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ఇలా ప్రతిసారి అధికారన్ని ఆశించి కొంతమంది చేస్తున్న ప్రయత్నాలకు భక్తులు దోపిడీకి గురి అవుతున్నారు. అలాంటప్పుడు నమ్మకంతో ఆలయానికి వచ్చే భక్తుల బాధ్యత ఎవరిదని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిజా నిజాలు తెలుసుకోవాలంటే ఈసారి జరగబోయే జాతరలో ఉన్నతాధికారులు పర్యవేక్షించి, భక్తుల పట్ల జరుగుతున్న అన్యాయాలపై దృష్టి సారించాలని పలువురు సూచిస్తున్నారు.

## భక్తులు ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటాం

**- ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు**

ఆలయ సమీపంలో కౌంటర్ల ద్వారా టోకెన్స్ కొనుగోలు చేసిన భక్తుల వద్ద అదనపు ఆర్థికం వసూలు చేయాలని చూస్తే, వారిపై భక్తులు ఫిర్యాదు చేయాల్సిన అవసరం ఉంటుందని ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. కళ్యాణ కట్ట వద్ద నాయి బ్రాహ్మణ, ఆలయం లోపలి భాగంలో ఒగ్గు పూజారులు భక్తుల వద్ద డిమాండ్ చేసి అదికాదాయాన్ని వసూలు చేసే విధంగా ప్రయత్నిస్తున్నారని ఎవరైనా భక్తులు ఫిర్యాదు చేస్తే వారికి నోటీస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. నోటీస్ అందిన తర్వాత నిందితులు సంజయ్షి ఇవ్వాల్సిన అవసరం ఉంటుందన్నారు. లేనియెడల మూడుసార్లు నోటీసులు అందజేసిన తర్వాత సంబంధిత ఎండోమెంట్ కమిషనర్ కి రిపోర్ట్స్ అందజేయడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత ఉన్నతాధికారుల ఆదేశానుసారం వారు తీసుకున్న నిర్ణయాల మేరకే చర్యలు తీసుకోబడతాయని ఓ మాట చెప్పారు.

## జాతర సమయం సమీపిస్తోంది

ఈ నెల 13 14 15 తేదీలలో నిర్వహించబోయే మల్లన్న కళ్యాణ మహోత్సవం వేడుకలు జరగబోతున్నాయి. ఇలాంటి సమయంలో ఇప్పటివరకు ఆలయ సమీపంలోని కిరాణం షాపులు, హోటల్లు, గాజుల షాపులు వంటి వ్యాపారులకు ఓపెన్ టెండర్లు పూర్తి కాలేదని చెబుతున్నారు. దాదాపుగా వారు బదులిచ్చిన ప్రకారం 77 షాపులు ఆలయ సమీపంలో ఉన్నట్లు తెలిపారు. మరి వాటి టెండర్లు ఎప్పటి వరకు పూర్తి చేస్తారో? ఎంత ఆదాయం వస్తుంది అన్న విషయమై వివరణ కోరగా ఎందుకో చెప్పడానికి నిరాకరిస్తున్నారు.

పూర్తిగా షాపుల టెండర్లలో దేవాలయానికి వచ్చే ఆదాయం ఎంత? అన్న విషయమై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆలయ సమీపంలో పొంచి ఉన్న సమస్యలు

మల్లన్న ఆలయ సమీపంలో వీధి కుక్కలు, పందులు, కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. దేవాలయానికి వచ్చే భక్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. దేవాలయ ఈవో, అకౌంటెంట్, మరికొంతమంది సిబ్బంది విలాసవంతమైన నూతన కార్యాలయానికే వారి విధులు పరిమితం చేస్తున్నారు. వచ్చిన భక్తులు మాత్రం వాటి కారణంగా పరుగులు పెడుతున్నారు. ఆలయ ప్రాంగణంలో చోటు చేసుకుంటున్న సమస్యలపై పట్టింపు లేని విధంగా వ్యవహరిస్తుంటే, బాధ్యతలు నిర్వర్తించే వారి జాడ ఎక్కడ అంటూ భక్తులు ఆశ్చర్యపోతున్నారు. ఇప్పటికే జాతర సమీపించింది ఏమో అన్న చందంగా భక్తుల సంఖ్య అధికమవుతుంది.











జర్నలిస్ట్ వార్త
TELTEL/2023/87607



# మాధవరావు కనబడుటలేదు



కల్లూరు /జనవరి2(జర్నలిస్ట్ వార్త): తాపీ మేస్త్రి గుమ్మా మాధవరావు కనుబడుటలేదని గురువారం కల్లూరు మండల ఎస్సై డి హరిత తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం తేదీ 23:12:2024 న ఉదయం సుమారు 8 గంటల సమయంలో ఫిర్యాదు దారురాలి భర్త గుమ్మా మాధవరావు తండ్రి లేట్ రామకోటయ్య వయసు 44 సంవత్సరాలు తాపీ మేస్త్రి చెన్నూరు గ్రామానికి చెందిన వ్యక్తి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదని గుమ్మ శైలజ ఫిర్యాదు చేసినట్లు ఎస్సై హరిత తెలిపారు. బాధితురాలు పిరియదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు వివరించారు.

# జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు

నలగొండ/ జనవరి2(జర్నలిస్ట్ వార్త): జనహృదయనేత యువ నాయకులు కుందూరు రఘువీర్ రెడ్డి పార్లమెంట్ సభ్యుల జన్మదినోత్సవం పురస్కరించుకొని గురువారం చిల్లాపురం గ్రామప్రజలు,కార్యకర్తలు నాయకులు, రామాలయం చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ సజ్జల నరసింహారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు అనుముల శ్రీను, జానపాటి శ్రీను డీలర్,జానపాటి బిక్షం, మచ్చ సైదులు ,మల్లికంటి అంజయ్య, రేణు బాబు,చిన్న వెంకన్న, శ్రీనయ్య, అనుముల సతీష్,సైదాచారి లు ఎంపీ కి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.

# కట్టా వెంకట నర్సయ్య వర్ధంతి వేడుకలు



కల్లూరు /జనవరి 2(జర్నలిస్ట్ వార్త ):కల్లూరు మండలం పోచారం గ్రామం పంచాయితీ లో గురువారం ఏర్పాటు చేసిన అయన కాంస్య విగ్రహం వద్ద కుటుంబ సభ్యులు అభిమానులు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొని వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు.

విప్లవ కారులు ఎప్పుడు సాధార్ణంగా నమ్రత గా నిగర్వంగా, నిజాయితీ గా ఉంటారు. సానుకూల పరిస్థితులు విజయాలు వాళ్ళని పలకరించినా, అగ్ని పరీక్షలు ఎదురైనా వారు ఎల్లప్పుడదూ ధైర్యంగా ఉంటారుఅనడానికి నిలువెత్తు నిదర్శనం కామ్రేడ్ మధిర మాజీ ఎమ్మెల్యే కట్టా వెంకట నర్సయ్య .

ఈ కార్యక్రమం లో కట్టా అజయ్ బాబు, పారుపల్లి రమేష్ బాబు, బారిష్టర్, తదితరులు పాల్గొన్నారు.

# మామిడి ఎగుమతుల్లో పోటీ పడాలి

### - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్/జనవరి 2,(జర్నలిస్ట్ వార్త): మామిడి సాగులో ఆధునిక పద్ధతులు పాటించి, అధిక ఉత్పత్తులు సాధించి, ఎగుమతుల్లో పోటీ పడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలోవర్ధన్నపేట మండలం దమ్మన్నపేటలో శు క్రవారం జరిగే మామిడి రైతుల అవగాహన కార్యక్రమంపై పండ్ల మార్చంటస్, మార్కెటింగ్ అధికారులు, ఉద్యానశాఖ అధికారులతో జరిగిన సన్నాహక సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిలాలోని ముఖ్యంగా వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి మండలాల్లో మామిడి పంట పండించే రైతులు ఉన్నందున నాణ్యమైన సాగు పొందేలా వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవనాల ధికారుల ద్వారా రైతుల్లో చైతన్యం కల్పించాలన్నారు.

మామిడిలో నాణ్యత ప్రమాణాలు పెంపొందించడం, ఎగుమతికి ఉండే విధంగా పాటించవలసిన యాజమాన్య పద్ధతుల పై సదస్సులో శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించనున్న దృష్ట్యా మామిడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఏ ఎం సి కార్యదర్శి నిర్మల, హార్టికల్చర్ అధికారి రాకేష్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఫ్రూట్ మార్చంట్ అధ్యక్షులు వెల్ది సాంబయ్య, ట్రేడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టా పుట్టినరోజు వేడుకలు





కల్లూరు/జనవరి 2(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా గురువారం ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని,విద్యార్థులకు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్,లు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తహసీల్దార్ సంబశివుడు ,ఎస్సై డి హరిత , కళాశాల ప్రిన్సిపాల్,కల్లూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, ఏనుగు సత్యం బాబు, పాపబత్తిని నగేష్,చిత్తూలూరు నరేష్,యాసా శ్రీకాంత్,మట్టా రామకృష్ణ,నల్లగట్ల కిషోర్,తోట సుబ్బారావు,మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయుకులు,కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, యన్ యస్ యూ ఐ నాయుకులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని సండ్ర



కల్లూరుపట్టణ /జనవరి 2(జర్నలిస్ట్ వార్త): కల్లూరు మండలం, పాత యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన సండ్ర వీరాభిమాని నల్లగట్ల స్వామిదాస్ రాధ ల దంపతుల కుమారుడు చి చరణ్ – కుమార్తె చిజాహ్నవి ల నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు, బి అర్ ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య. చిరంజీవులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు, మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, బి అర్ ఎస్ నాయకులు కొమ్మినేని నరసింహారావు, పోట్రు కిరణ్ కుమార్, సింగిసాల ప్రసాద్, జెట్టి శంకర్ , కొరకొప్పు ప్రసాద్ , పోట్రు రామకృష్ణ, నల్లగట్ల కోటేశ్వరరావు (కోటి), నల్లగట్ల వేణు, మాజీ సొసైటీ డైరెక్టర్లు కొంగల లేహం , కట్టా అర్లప్ప, నల్లగట్ల ప్రకాశం, తడికమళ్ళ ప్రకాష్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు వికలాంగులకు దుప్పట్ల పంపిణి చేసినా బ్రదర్ కె. ఇశ్రాయేలు



తల్లాడ /జనవరి 2(జర్నలిస్ట్ వార్త): మానవ సేవే మాధవ సేవ అని బ్రదర్ కె. ఇశ్రాయేలు అన్నారు. గురువారం వృద్ధులకు వికలాంగులకు దుప్పట్ల పంపిణి చేసినా బ్రదర్ కె. ఇశ్రాయేలు మాట్లాడుతూ సలికి వణుకు పోతున్న వికలాంగులు వృద్ధులు కు దేవుని ప్రేమను చూపించారు. నూతన సంవత్సరంలో దేవుడు మా కుటుంబానికి మంచి ఆరోగ్యవాలని కోరారు.ప్రార్థించే పెదాల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే మాట అందరూ చెబుతారు కానీ తోటి మనుషులుగా మానవత్వం సాటుదాం ఆలోచించండి మన ఎదుట ఉన్నవారిని ప్రేమించాలన్నారు. మానవత్వంతో ఆలోచించి అనాధలకుసహాయం ఆంఫించాలన్నారు. ఈ కార్యక్రమం లో సంఘ నాయకులు, క్రీస్తు భక్తులు తడిదారులు ఉన్నారు.

# నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటు



సత్తుపల్లి/జనవరి 2(జర్నలిస్ట్ వార్త): నియోజకవర్గ స్థాయిలో నూతనంగా ప్రెస్ క్లబ్ ను సత్తుపల్లి పట్టణంలో గురువారం చేశారు. సత్తుపల్లి పట్టణంలోని ఆర్ %డ%బి గెస్ట్ హౌస్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో మనం మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గద్దల సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు . ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గద్దల సుబ్బారావు మాట్లాడుతూ విలేకరుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మనం మన ప్రెస్ క్లబ్ లో సభ్యులుగా వున్న ప్రతిఒక్క విలేకరికి న్యాయం చేస్తానని అన్నారు, ఈ మేరకు త్వరలోనే మరొక సమావేశం ఏర్పాటు చేసి కమిటీలు వేసి మనం మన ప్రెస్ క్లబ్ ను ఆదర్శవంతంగా నిర్వహిస్థానని ఆయన అన్నారు.ఈ సమావేశంలో విలేకరులు కిన్నెర వెంకట రమణ, జి. కృష్ణ, నక్కా లక్ష్మయ్య, ఐ. నరేష్ కుమార్, ఎ. సంతోష్, పి.జగన్మోహన్ రావు, కంటే శేఖర్, జె. విష్ణుమూర్తి, కె. రవీందర రావు, కె. పూర్ణచారి, మల్లెల వెంకటేశ్వరరావు, ఎండి అఫ్జల్, నరసింహారవు మొదలైనవారు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ ప్రారంభించిన

### అదనపు జిల్లా కలెక్టర్ సంధ్యారాణి



వరంగల్/జనవరి 2,(జర్నలిస్ట్ వార్త): ఎనుమముల గోదాంలో గురువారం అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఖరీఫ్ 2024-25 ధాన్యం సేకరణ ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ మిల్లర్లుకు కేటాయించిన ధాన్యాన్ని నిర్ణీత గడువులోగా ప్రభుత్వానికి బియ్యం చెల్లించవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎం సంధ్యారాణి, డిఎస్ఓ కిష్టయ్య, మేనేజర్, టెక్నికల్ అసిస్టెంట్, డిటిసిఎస్, రైస్ మిల్లర్స్ ప్రెసిడెంట్, సెక్రటరీ,ట్రెజరర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం బోథ్ లో విద్యార్థులకి యోగ శిక్షణ







బోథ్ /జనవరి2(జర్నలిస్ట్ వార్త):
బోథ్ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాట శాలలో గురు వారం ప్రత్యేక యోగ శిక్షణా కార్యక్రమం,యోగ శిక్షకురాలు మునిగెల యోగిత విద్యార్థులకి యోగ ప్రాముఖ్యత వివరించారు యోగలో ఆసనాలు విద్యార్థులతో వేయించారు.

యోగ శారీరక ,మానసిక , బావోద్వేగా శక్తి స్థాయిలను మెరుగుపరుస్తుందని, యోగా చేయడం వల్ల దేహములోకి నాడులు ఉత్తేజితమవుతాయని, దీర్ఘాయువు పెరుగుతుందని, యోగ నిత్యం చేయడం వల్ల సమతుల్యత మరియు సామరస్య పూర్వక రోజువారి జీవితం సాధ్యమవుతుందని విద్యార్థులకు తెలియజేశారు. నేటితో బోథ్ మండలములోని 10 ఆరోగ్య పాఠశాలలో యోగ శిక్షణ కార్యక్రమలు నేటితో పూర్తి అయ్యాయి అని యోగ జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ ప్రీతల్ రాథోడ్ తెలిపారు.యోగ శిక్షణ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.

# గోల్కొండ స్కూల్లో అవగాహన సదస్సు



నలగొండ /జనవరి2 (జర్నలిస్ట్ వార్త):
మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ లో గల గోల్కొండ స్కూల్లో ఈవిటీజింగ్ సోషల్ మీడియాపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని షీ టీం ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. అనంతరం షీ టీం ఎస్సై నరేష్ మాట్లాడుతూ విద్యార్థులకు, డ్రగ్స్ ఎవర్నెస్,ఈవ్ టీజింగ్,సోషల్ మీడియా,మహిళలపై జరుగుతున్న ఘటనలపై సూచనలు విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. విద్యార్థులు ఎక్కువగా ఈ మధ్యకాలంలో ఫోన్లకు అడ్జెక్టు అవుతున్నారని ఫేస్బుక్,ట్విట్టర్,ఇస్టాగ్రం వల్ల ఇబ్బందులు కలుగుతాయని అన్నోన్ నెంబర్ల నుండి కాల్స్ వస్తే ఎత్తకూడదని సూచించారు. విద్యార్థులు తమ ఆత్మ రక్షణ కోసం కరాటే, బాక్సింగ్,జూడో వంటి ఆటలను నేర్చుకుంటే తమకు తాను రక్షించుకోవచ్చని వారు అన్నారు. విద్యార్థులు ఎక్కువగా డ్రగ్స్ లకు ఆల్కహాలకు బానిసలు కావద్దన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన,సోషల్ మీడియా పై జరుగుతున్న మోసాల గురించి విద్యార్థులకు తెలియజేస్తూ డయల్ పోలీస్100 కాల్స్ ఉపయోగాలు పై విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బెల్లంకొండ ఉపేందర్ శ్రావణి,ప్రిన్సిపాల్ అజయ్ కుమార్,రాగి రెడ్డి నవీన్ రెడ్డి,అధ్యాపక బృందం గోపాల్,అతీక్,వెంకటేశ్వర్లు,రాజేశ్వరి,కళ్యాణి,మలీహ, రఫీ,భగవాన్,ఉసెన్, షి టీం ఎ ఎస్ఐ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాలేజ్ లో ఘనంగా మట్టా దయానంద్ పుట్టినరోజు



పెనుబల్లి/జనవరి 2(జర్నలిస్ట్ వార్త): పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలో గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని,విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాధ్,తహసీల్దార్,ఎస్సై, కళాశాల ప్రిన్సిపాల్,మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయుకులు,కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు,యన్.యస్. యు.ఐ నాయుకులు, తదితరులు పాల్గొన్నారు.ద

# మిరప తోట రైతులకు జాగ్రత్తలపై అవగాహన

### - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్/జనవరి 2,(జర్నలిస్ట్ వార్త): వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యానవనాల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామ రైతు వేదిక వద్ద మిరప కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం ఏర్పాటు చేసిన రైతు అవగాహన, శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా క్షేత్రస్థాయిలో అధికారులు రైతులతో కలిసి మిర్చి పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డిఓ రమాదేవి, మార్కెటింగ్ శాఖజాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, ఏనుమాముల మార్కెట్ కార్యదర్శి నిర్మల, మార్కెటింగ్ ఆధికారి సురేఖ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కో.. తెలుగులో ఊహించని ఓపెనింగ్స్




ఉన్ని ముకుందన్ హీరో మలయాళంలో ప్రేక్షకుల ముందుకొచ్చిన మోస్ట్ వైలెంట్ మూవీ 'మార్కో' సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. మలయాళంలో భారీ కలెక్షన్స్ దిశగా దూసుకుపోతోంది. ఇక హిందీలో కూడా ఈ సినిమా కలెక్షన్స్ రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. తాజాగా తెలుగులో కూడా ఈ చిత్రం రిలీజ్ అయ్యింది. హిందీలో వచ్చిన ''యానిమల్', 'కిల్' తర్వాత అంతకు మించి హైవోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ తో 'మార్కో' ప్రేక్షకుల ముందుకొచ్చింది. మలయాళంలో సినిమాకి హిట్ టాక్ రావడంతో తెలుగులో కూడా సినిమాపై హైప్ క్రియేట్ అయ్యింది. ఈ నేపథ్యంలో సినిమాకి మొదటి రోజు ఏకంగా 1.75 కోట్లు గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు మేకర్స్ ప్రకటించారు. తెలుగులో హైయెస్ట్ ఓపెనింగ్ కలెక్షన్స్ అందుకున్న మొట్టమొదటి మలయాళీ మూవీగా 'మార్కో' రికార్డ్ సృష్టించింది. తెలుగులో 'పుష్ప 2' హవా ఆల్ మోస్ట్ క్లోజ్ అయిపొయింది. ప్రస్తుతం థియేటర్స్ లో చెప్పుకోదగ్గ సినిమాలేవీ లేవు. దీంతో 'మార్కో' సినిమాకి ఆదరణ పెరగడం గ్యారెంటీ అనే టాక్ వినిపిస్తోంది. కచ్చితంగా తెలుగులో ఈ చిత్రం భారీ కలెక్షన్స్ అందుకోవడం గ్యారెంటీ అనుకుంటున్నారు. జనవరి 10న 'గేమ్ చేంజర్' మూవీ రిలీజ్ కాబోతోంది. అంటే మరో 8 రోజుల పాటు థియేటర్స్ లో ఈ సినిమాకి సాలిడ్ రెస్పాన్స్ రావొచ్చని అనుకుంటున్నారు. ముఖ్యంగా హైవోల్టేజ్ యాక్షన్ చిత్రాలు ఇష్టపడేవారికి 'మార్కో' బాగా నచ్చుతుందనే మాట వినిపిస్తోంది. సినిమాకి మొదటి రోజు తెలుగు రాష్ట్రాలలో 858 షోలు పడ్డాయి. 28.84% థియేటర్స్ ఆక్యుపెన్సీ నమోదు అయ్యింది. మౌత్ టాక్ పబ్లిక్ లోకి బలంగా వెళ్లడంతో థియేటర్స్ ఆక్యుపెన్సీ పెరుగుతుందని ట్రేడ్ పండితులు అంటున్నారు. 'పుష్ప 2' తర్వాత ఇప్పుడు దేశవ్యాప్తంగా 'మార్కో' పేరు వినిపిస్తోంది. మరి ఈ సినిమా ఎలాంటి కలెక్షన్స్ ని అందుకుంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఉన్ని ముకుందన్ తెలుగులో 'జనతా గ్యారేజ్', 'భాగమతి', 'యశోదా' సినిమాలో నటించాడు. ఈ సినిమాలు అతనికి తెలుగునాట మంచి ఇమేజ్ తీసుకొచ్చాయి. అలాగే 'మాలికాపురం' అనే డబ్బింగ్ సినిమాతో ఉన్ని ముకుందన్ సక్సెస్ అందుకున్నాడు. హనీఫ్ అదేని దర్శకత్వంలో 'మార్కో' మూవీ తెరకెక్కింది. ఈ సినిమాతో దేశ వ్యాప్తంగా ఉన్ని ముకుందన్ పేరు వినిపిస్తోంది. దుల్కర్ సల్మాన్ తర్వాత దేశ వ్యాప్తంగా పాపులారిటీ సొంతం చేసుకునే మల్లు స్టార్ గా ఉన్ని ముకుందన్ మారడం గ్యారెంటీ అని అనుకుంటున్నారు.

# నేషనల్ క్రష్ మాజీని గుర్తు చేసుకుంటుందా!

సెలబ్రిటీలంతా గ్రాండ్ గా న్యూ ఇయర్ కి వెల్కమ్ చెప్పేసారు. కొత్త ఏడాదిలో జీవితం మరింత సంతోషంగా సాగి పోవాలని కోరుకుంటున్నారు. గత జ్ఞాపకాలను పదిలం చేసుకుని కొత్త ఏడాది అందించే జ్ఞాపకాల కోసం ఎదురు చూస్తున్నారంతా. మరి అలాంటి మధుర జ్ఞాపకంగా నేషనల్ క్రష్ రష్మిక మందన్నాకి ఏదైనా ఉందా? అంటే ఉందంటోంది. డిసెంబర్ 30వ తేదీని జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను అంటోంది. ఆరోజు అమ్మడు నటించిన తొలి సినిమా రిలీజ్ అయిన డే కావడంతో జీవితాంతం అదో మధుర జ్ఞాపకంగా పేర్కోంది. అదే సినిమా ఆమె జీవితాన్ని కూడా మార్చేసింది. నేడు నేషనల్ క్రష్ గా నీరాజనాలు అందుకుంటుంది అంటే? ఆ సినిమా విజయంతోనే సాధ్యమైందీ జీవితం. అమ్మడి తొలి సినిమా కన్నడలో నటించిన 'కిరీక్ పార్టీ'. అందులో హీరోగా నటించింది రక్షిత్ శెట్టి. ఆమెని హీరోయిన్ చేసిందే రక్షిత్ శెట్టి. శాండిల్ వుడ్ లో ఆ సినిమా మంచి విజయం సాధించింది. %యాశ్రీంశీ =ఘుఃం% – సంక్రాంతికి వస్తున్నాం%ఔ% ట్రెండింగ్ తో కిక్కిచ్చేలా..కిరీక్ పార్టీసమయంలోనే రక్షిత్ శెట్టితోనే అమ్మడు ప్రేమలోనూ పడింది. ఇద్దరు చాలా కాలం ప్రేమించుకున్నారు. నిశ్చితార్ధం కూడా జరిగింది. కానీ టాలీవుడ్ బెడ్యూ ఛలోతర్వాత సీన్ మారిపోయింది. నటిగా తెలుగులో బిజీ అవ్వడం...కొన్నాళ్లకు రక్షిత్ తో ప్రేమాయణం వికటించడం..అటుపై నిశ్చితార్ధం క్యాన్సిల్ అవ్వడం జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్మిక చాలా విమర్శలు ఎదుర్కుంది. కెరీర్ కోసమే రక్షిత్ కి దూరమైంది? అన్న విమర్శ ప్రధానంగా హైలైట్ అయింది. చివరికి రక్షిత్ అభ్యర్ధన మేరకు విమర్శలకు ఫుల్ స్టాప్ పడింది. ఇదంతా రష్మిక వ్యక్తిగత జీవితంలో ఓ భాగం. ప్రస్తుతం రష్మిక కెరీర్ దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. పుష్పతో పాన్ ఇండియాలో ఎంతో ఫేమస్ అయింది. బాలీవుడ్ లోనూ సినిమాలు చేస్తోంది. నటిగా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని క్రియేట్ చేసుకుంది.



# 'గేమ్ ఛేంజర్' ట్రైలర్ విడుదల..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా దక్షిణాది స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ ఛేంజర్'. సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ మూవీ ట్రైలర్‌ను తాజాగా ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి విడుదల చేశారు. అందరూ ఊహించినట్లుగా ట్రైలర్ అదిరిపోయింది. తండ్రీకొడుకులుగా రామ్ నందన్, అప్పన్న పాత్రల్లో రామ్ చరణ్ అదరగొట్టారు. డైలాగ్స్ థియేటర్లను మోతెక్కించడం ఖాయంగా కనిపిస్తోంది. ఇక సీన్లకు తగ్గట్టుగా తమన్ బీజీఎం వెరె లెవెల్ అని చెప్పాలి. మొత్తానికి ఈ సంక్రాంతికి




ఫుల్ మీల్స్ లాంటి సినిమాను ప్రేక్షకులకు శంకర్ అందించబోతున్నారని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతోంది. చరణ్‌కు జోడిగా బాలీవుడ్ నటి కియారా అద్వానీ నటించిన ఈ సినిమాను శ్రీవెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మించారు. తమిళ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ ఈ మూవీకి కథను అందించగా.. సముద్రఖని, ఎస్‌జే సూర్య, శ్రీకాంత్, సునీల్, నవీన్ చంద్ర, అంజలి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు.

**అందరూ ఊహించినట్లుగానే అదరగొట్టిన చెర్రీ!**

# పవన్ కల్యాణ్ ఆర్థిక సాయం.. ఫిష్ వెంకట్ భావోద్వేగం..





టాలీవుడ్ నటుడు ఫిష్ వెంకట్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిందే. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయనకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అండగా నిలిచారు. ఈ విషయాన్ని ఆయన తాజాగా ఓ వీడియో ద్వారా వెల్లడించారు.
అనారోగ్యం కారణంగా సినిమాలకు దూరం కావడంతో వెంకట్ ఆర్థికంగాను ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ క్రమంలో చాలా మంది ప్రముఖ నటులు తెలుసు కనుక ఈ కష్టసమయంలో ఎవరినైనా సాయం కోరాలని కుటుంబ సభ్యులు సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. దాంతో సాయం విషయమై తన భార్య సువర్ణ ఒత్తిడి మేరకు పవన్‌ను కలిసినట్లు వెంకట్ చెప్పారు. పవన్‌ను కలిసి, తన అనారోగ్య సమస్యను వివరించడంతో వెంటనే అన్ని విధాలా సహాయం చేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. అలాగే తన ఆర్థిక ఇబ్బందులను గమనించి తన బ్యాంకు ఖాతాలో వెంటనే రూ. 2 లక్షలు జమ చేయించారని వెంకట్ పేర్కొన్నారు.
తనను ఈ కష్టకాలంలో ఆదుకున్న పవన్ కల్యాణ్, ఆయన కుటుంబం ఎప్పుడూ ఆనందంగా ఉండాలని దేవుడ్ని కోరుకుంటున్నానని ఫిష్ వెంకట్ భావోద్వేగానికి గురయ్యారు. ఈ వీడియోను పవన్ అభిమానులు షేర్ చేయగా వైరల్ అవుతోంది.

స్టార్ డైరెక్టర్ సుకుమార్– తబితా దంపతుల కుమార్తె నటించిన సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో 'గాంధీతాత చెట్టు' చిత్రాన్ని పద్మావతి మల్లాది తెరకెక్కించిన సంగతి తెలిసిందే. పర్యావరణ పరిరక్షణ ఇతివృత్తంతో సందే శాత్మకంగా తెరకెక్కించిన చిత్రమిది. దీంతో అంతర్జాతీయ స్థాయి అవార్డులను అందుకుంది. ఉత్తమ బాలనటిగా దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు లభించింది. దుబాయ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ , ఇండియన్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ ఫెస్టివల్‌లో, సుకృతి బెస్ట్ డెబ్యూటెంట్ చైల్డ్ ఆర్టిస్ట్ విభాగంలో అవార్డులను గెలుచుకుంది. అలాగే 11వ నోయిడా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ చిత్రం అవార్డు, న్యూఢిల్లీ ఫిల్మ్ ఫెస్టివల్‌లో జ్యూరీ ఉత్తమ చిత్రం , ఉత్తమ ప్రాంతీయ చిత్రం, జైపూర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో జ్యూరీ ఉత్తమ చిత్రం , 8వ ఇండియన్ వరల్డ్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో కూడా అవార్డులు గెలుచుకుంది.. ఇంకా పలు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్ ఆహ్వానాలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమా రిలీజ్ తేదీ ఫిక్సైంది. జనవరి 24న చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. శాంతి సందేశం, అహింసా మార్గం, పచ్చని చెట్టు యొక్క గొప్పతనాన్ని, మహిళా సాధికారత, పర్యావరణం సమతుల్యత వంటి అంశాల్ని కథలో హైలైట్ చేసినట్లు తెలుస్తోంది. ఇలాంటి మంచి చిత్రాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోవాలన్నారు. వాటిని ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తమ ప్రయత్నాన్ని ప్రేక్షకులు ఆశీర్వదించాలని కోరారు. ఈ చిత్రంలో ఆనంద్ చక్రపాణి, రఘు రామ్, భాను ప్రకాష్, నేహాల్ ఆనంద్ కుంకుమ, రాగ్ మయూర్ కీలక పాత్రలు పోషించారు. సుకుమార్ రైటింగ్స్–మైత్రీ మూవీమేకర్స్– గోపీ టాకీస్ సంయుక్తంగా నిర్మించాయి.

# సుకుమార్ డాటర్ సినిమా రిలీజ్ ఫిక్సైంది

